Eenadu Dt 16/08/16.



క్రెడాయి స్థిరాస్తి ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో నగర మేయర్ బొంతు రామ్మోహన్, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

## అన్ని ప్రాంతాలకు అభివృద్ధి విస్తరణ: మేయర్

రాయదుర్గం, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు త్వరలోనే బృహత్ ప్రణాళికను అమలు చేయనున్నామని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహిస్తున్న క్రెడాయ్ స్థిరాస్తి ప్రదర్శన సోమవారం సాయంత్రంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటోందన్నారు. సరికొత్త సాంకేతికతను వినియోగించి సుస్థిర రహదారి వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రసంగిస్తూ మెట్రో రైలు నిర్మాణం వచ్చే ఏడాది ఆఖరులోగా 90 శాతం పూర్తవుతుందన్నారు. టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.రాంరెడ్డి, రామచంద్రారెడ్డి, నగర విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రాంరెడ్డి, పి.రామకృష్ణారావు, ప్రదర్శన సమన్వయకర్త కాచం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.